తమిళనాడు సీఎం విజయ్‌ను కలిసిన టీడీపీ ఎంపీలు 2

Neti Velugu
# నేటి వెలుగు
నేటి సమాజం... నేటి వెలుగు...
RNI NO. TELTEL/2023/88559
తెలుగు దినపత్రిక
www.epaper.netivelugu.com
netivelugu63@gmail.com

నేటి వెలుగు
తెలుగు దినపత్రిక
రిపోర్టర్లు కావలెను
తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాలలో నేటి వెలుగు తెలుగు దినపత్రికలో పని చేయుటకు
జిల్లా బ్యూరో
జిల్లా స్టాఫ్
డివిజన్ అసెంబ్లీ ఇంచార్జిలు
మండల రిపోర్టర్లు
జూనియర్లకు సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు
95532 76552
ఎడిటర్
నవీన్ కుమార్ గౌడ్

నల్గొండ | సంపుటి : 3 | సంచిక : 175 | పేజీలు : 4 | అక్టోబర్ 7 బుధవారం 2026 | వెల రూ. 4.00/-
NALGONDA | VOL:3 | ISSUE: 175 | PAGES:4 | WEDNESDAY OCTOBER 7 2026 | Rs. 4:00

# ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష..
## కేసీఆర్ కుటుంబానికి నోటీసులు!



- ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- సర్వేలో 45 ఎకరాల భూమి తేడా ఉన్నట్లు గుర్తింపు
- రికార్డులు సమర్పించాలని కేసీఆర్ కుటుంబానికి నోటీసులు
- అదే భూమిలో అమరవీరుల కాలనీ నిర్మాణానికి ఆదేశం
- జూన్ 2 నాటికి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచన




సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాల భూముల సర్వే నివేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325లో రెవెన్యూ రికార్డుల ప్రకారం 388 ఎకరాలు ఉండగా, క్షేత్రస్థాయి సర్వేలో కేవలం 343 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. దీంతో గల్లంతైన 45 ఎకరాల భూమి ఎక్కడుందో వెంటనే గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ భూమిని గుర్తించేందుకు ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాలకు సర్వే నోటిఫికేషన్లు జారీ చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా,

(మిగతా 2వ పేజీలో..)

## పోలీసుల అదుపులో రాహుల్ గాంధీ, ప్రియాంక.. ఢిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద ఉద్రిక్తత

- సీఈసీ రాజీనామా కోరుతూ ఢిల్లీలో విపక్షాల భారీ నిరసన
- పార్లమెంట్ నుంచి ఈసీ కార్యాలయానికి ఇండియా కూటమి ర్యాలీ
- బారికేడ్లు ఎక్కి నిరసన తెలిపిన రాహుల్ గాంధీ
- రాహుల్, ప్రియాంక, అఖిలేశ్ సహా పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఆకాశవాణి భవన్‌లో బైఠాయించి కొనసాగుతున్న ఆందోళన

దేశ రాజధాని ఢిల్లీ మంగళవారం విపక్షాల ఆందోళనతో దద్దరిల్లింది. ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా

(మిగతా 2వ పేజీలో..)



## ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి చేసి లబ్ధిదారుల చేతికి తాళాలిస్తాం

ఇందిరమ్మ టవర్స్ వేగంగా నిర్మించే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

- 5,218 మంది అర్హుల నుంచి లక్కీ డ్రా.. 480 కుటుంబాలకు ఇళ్ల కేటాయింపు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




(మిగతా 2వ పేజీలో..)

## మాజీ మావోయిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత

- ప్రజాసేవ చేసేందుకు మాజీ మావోలు తమ పార్టీలో చేరాలన్న కవిత
- వేములవాడ ఆలయంలో మేత, నీరు లేక గోవులు మరణిస్తున్నాయని ఆవేదన
- కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని వ్యాఖ్య

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత




(మిగతా 2వ పేజీలో..)

## తెలంగాణలో కరవు పరిస్థితులు.. 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్షం

- తెలంగాణలో 320 మండలాల్లో తీవ్ర కరవు పరిస్థితులు
- ఎల్ నినో ప్రభావంతోనే ఈ పరిస్థితి అని ప్రాథమిక అంచనా
- సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సీఎస్ ఆదేశం
- కరవుపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం
- కేంద్ర సాయం కోరేందుకు ఢిల్లీకి వెళ్లనున్న మంత్రుల బృందం

ఎల్ నినో ప్రభావంతో తెలంగాణలో కరవు తీవ్రత ఆందోళనకరంగా మారింది. ప్రాథమిక అంచనాల

(మిగతా 2వ పేజీలో..)



## ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు.. అతి కొద్దిమంది నేతల్లో మోదీ ఒకరు!

- ప్రభుత్వాధినేతగా నిరంతరాయంగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న మోదీ
- సిక్కిం మాజీ సీఎం పవన్ చామ్లింగ్ రికార్డును అధిగమించిన ప్రధాని
- ఒడిశాలో నవీన్ పట్నాయక్, బెంగాల్‌లో జ్యోతిబసు పేరిట సుదీర్ఘ పాలన రికార్డులు
- ప్రపంచంలో లీ క్వాన్ యూ, హున్ సేన్ వంటి నేతల సరసన చేరిన మోదీ



(మిగతా 2వ పేజీలో..)

నేటి వెలుగు
నేటి సమాజం... నేటి వెలుగు...
తెలుగు దినపత్రిక
పి. నవీన్ కుమార్ గౌడ్
ఎడిటర్ & పబ్లిషర్

# ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి చేసి లబ్ధిదారుల చేతికి తాళాలిస్తాం

**హైదరాబాద్/కుత్బుల్లాపూర్, అక్టోబర్ 06**

క్యూర్ పరిధిలో తొలివిడత ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న లక్ష ఇళ్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసి ఏడాదిలోగా అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా ఏడాది గడువును కాంట్రాక్టర్లకు నిర్దేశించామని అయితే ఒక నెల ముందుగా పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ. 90 లక్షలు ప్రోత్సాహక బహుమతిగా ఇస్తామని చెప్పామని వివరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు సహచర మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కే.పీ, వివేకానంద, పలువురు లబ్ధిదారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనల మేరకు 23 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇందిరమ్మ టవర్స్ ను నిరంతర ప్రక్రియగా నిర్మిస్తామని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇళ్ల కోసం 7,000 మందికి పైగా దరఖాస్తులు అందగా, పరిశీలన అనంతరం 5,218 మంది అర్హులుగా తేలారని అర్హులైన వారిలో లబ్ధిదారుల ఎంపికను బహిరంగంగా లక్కీ డ్రా ద్వారా చేపట్టి, 480 మంది లబ్ధిదారులను తుది జాబితాలో ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఎంపిక ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా నిర్వహించామని, ఎవరికి ఏ విధంగా ఇల్లు మంజూరైందనే వివరాలను కూడా లబ్ధిదారులకు తెలియజేయడంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను అందజేస్తామని చెప్పారు.ప్రస్తుతం కేటాయించిన ఇళ్లతో కార్యక్రమం ముగియదని, మరో మూడు విడతల్లోనూ ఇళ్ల నిర్మాణాన్ని చేపడతామని మంత్రి చెప్పారు. ప్రస్తుతం సుమారు 7.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, దీనితో పాటు నియోజకవర్గంలో ఉన్న ఇతర ప్రభుత్వ, హౌసింగ్ శాఖ భూములను గుర్తించి అక్కడ కూడా పేదలకు ఇళ్లు నిర్మించే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ మేరకు హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులకు ఇప్పటికే సూచనలు చేసినట్లు వెల్లడించారు.ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని మంత్రి అన్నారు. లబ్ధిదారులు కూడా తమ ఇళ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. "మీ కళ్ల ముందే మీ ఇల్లు నిర్మించబడాలి. నాణ్యతతో కూడిన ఇంటిని సొంతం చేసుకున్నామనే తృప్తి, ఆనందం మీకు కలగాలి" అనేదే ఇందిరమ్మ ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు.పేదల చిన్న చిన్న కోరికలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. పేదవాడి సొంతింటి కలను కేవలం హామీగా కాకుండా, కార్యరూపం లోకి తీసుకువస్తున్నా మని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ సెక్రటరీ వి.పి.గౌతమ్, కలెక్టర్ మనూ చౌదరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష... కేసీఆర్ కుటుంబానికి నోటీసులు!

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత రెవెన్యూ రికార్డులను సమర్పించాలంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి నోటీసులు ఇవ్వాలని స్పష్టం చేశారు.సర్వే నంబర్ 325లోని భూమిని అమరవీరుల కుటుంబాల కోసం కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్కడ 'అమరవీరుల కాలనీ' నిర్మించి, వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. ఈ నిర్మాణ బాధ్యతలను హౌసింగ్ బోర్డుకు అప్పగిస్తూ, జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లోని ప్రభుత్వ, అసైన్డ్ భూములపై సమగ్ర విచారణ జరపాలని గతంలో అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ ఆదేశాల మేరకే రెవెన్యూ అధికారులు ఇటీవలి వారాల్లో ఈ ప్రాంతంలో సర్వే నిర్వహించి, నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

## తెలంగాణలో కరవు పరిస్థితులు.. 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్షం

(మొదటి పేజీ తరువాయి)



ప్రకారం, రాష్ట్రంలోని 18 జిల్లాల్లో గల 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 621 మండలాలు ఉండగా, అందులో సగానికి పైగా మండలాలు కరవు కోరల్లో చిక్కుకున్నట్లు స్పష్టమవుతోంది.ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులపై తక్షణమే సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జజూ అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రణాళిక, రెవెన్యూ, భూగర్భ జల, వ్యవసాయం, పంచాయతీ రాజ్ వంటి వివిధ శాఖల నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించి, నిబంధనల ప్రకారం కరవు మండలాలను గుర్తించాలని సూచించారు. నైరుతి రుతుపవనాల (జూన్–సెప్టెంబర్) వర్షపాతంతో పాటు 12 ప్రామాణికాంశాలను పరిగణనలోకి తీసుకుని అక్టోబర్ చివరి నాటికి నివేదికను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఎల్ నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించినందున, దీనికి అవసరమైన సమగ్ర సమాచారంతో మరో నివేదికను సిద్ధం చేయాలని సీఎస్ ఆదేశించారు. కరవు పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. త్వరలో మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి, ప్రభావిత మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించి, రాష్ట్రానికి తగిన ఆర్థిక సాయం అందించాలని కోరనుంది.

ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో తెలంగాణలో 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. గతంలో సుమారు 235 మండలాల్లో కరవు పరిస్థితులు ఉండవచ్చని అంచనా వేయగా, తాజా అంచనాల్లో ప్రకారం ఆ సంఖ్య 320కి పెరిగింది.

## మాజీ మావోయిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత

(మొదటి పేజీ తరువాయి)

ఈరోజు వేములవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులు ప్రజాసేవ చేసేందుకు తమ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. వారి రాకతో తమ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.పర్యటనలో భాగంగా, వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కవిత పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణంలో కాంక్రీట్ వాడటాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఆగమశాస్త్రం ప్రకారం కృష్ణశిలలతో నిర్మిస్తేనే ఆలయం వందల ఏళ్లపాటు నిలుస్తుందని, చారిత్రక వారసత్వాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. భక్తులు సమర్పించిన గోవులు సరైన మేత, నీరు లేక మరణిస్తున్నాయని, వాటికి కనీసం హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు కూడా జరపడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "అడవిని వదిలేసి వచ్చిన మాజీ మావోయిస్టులు ప్రజా జీవితంలోకి రండి.. మా పార్టీ మీకు మంచి ప్లాట్‌ఫామ్" అని కవిత పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుసంధానంగా సిరిసిల్ల–వేములవాడ ప్రాంతంలో సాగునీటి పనులు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని, అందుకే ప్రజలు తమలాంటి కొత్త పార్టీల వైపు చూస్తున్నారని వివరించారు. అంతకుముందు, ఆమె శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు




## పోలీసుల అదుపులో రాహుల్ గాంధీ, ప్రియాంక.. ఢిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని డిమాండ్ చేస్తూ 'ఇండియా' కూటమి చేపట్టిన నిరసన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు, హైడ్రామాకు దారితీసింది. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం 'నిర్వాచన్ సదన్' వైపు నిరసన ర్యాలీగా బయలుదేరారు. అయితే, ఆకాశవాణి భవన్ సమీపంలో పోలీసులు భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, నేతలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీ బారికేడ్లు ఎక్కి, చేతిలో జాతీయ జెండాను ప్రదర్శిస్తూ తన నిరసనను తీవ్రతరం చేశారు. అనంతరం ఇతర నేతలతో కలిసి రోడ్డుపైనే బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఢిల్లీ పోలీసులు రంగప్రవేశం చేసి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, టీఎంసీ, శివసేన (యూబీటీ) సహా పలువురు విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని బస్సుల్లోకి ఎక్కించారు. ఓటర్ల జాబితాల సవరణలో పారదర్శకత లోపించిందని, అవకతవకలు జరుగుతున్నాయని విపక్షాలు గత కొద్ది వారాలుగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నాయి. ఈసీలో అంతర్గత విభేదాలు ఉన్నాయని కూడా వార్తలు వచ్చాయి. దీనిపై రాహుల్ సోషల్ మీడియాలోనూ స్పందించారు. "జ్ఞానేశ్, ఇక ముగిసింది. రాజీనామా చేయాల్సిన సమయం వచ్చింది" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు.. అతి కొద్దిమంది నేతల్లో మోదీ ఒకరు!

**ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ఈ ఘనత సాధించడం విశేషం**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజకీయ ప్రస్థానంలో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా 2001 అక్టోబర్ 7న బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు, ప్రధానమంత్రిగా కొనసాగుతూ.. ప్రభుత్వ అధినేతగా నిరంతరాయంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. పాతికేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం నిరంతరాయంగా అధికారంలో కొనసాగిన అతికొద్ది మంది ప్రపంచ నేతల జాబితాలో ఆయన స్థానం సంపాదించారు.భారతదేశంలో, ఎన్నికైన ప్రభుత్వానికి అధిపతిగా సుదీర్ఘకాలం పనిచేసిన రికార్డును మోదీ ఇప్పటికే అధిగమించారు. గతంలో ఈ రికార్డు సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉండేది. సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ నేత అయిన చామ్లింగ్ డిసెంబర్ 1994 నుంచి మే 2019 వరకు మొత్తం 24 సంవత్సరాల 165 రోజుల పాటు సీఎంగా పనిచేశారు.దేశంలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారిలో ఒడిశాకు చెందిన నవీన్ పట్నాయక్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన జ్యోతిబసు కూడా ఉన్నారు. బిజూ జనతాదళ్ నాయకుడు నవీన్ పట్నాయక్ మార్చి 2000 నుంచి జూన్ 2024 వరకు 24 సంవత్సరాల 99 రోజుల పాటు సీఎంగా సేవలందించారు. ఆయన తన స్వచ్ఛమైన ఇమేజ్, విపత్తు నిర్వహణ సామర్థ్యం, మహిళా సాధికారత కార్యక్రమాలతో ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. ఇక, సీపీఎం నేత జ్యోతిబసు జూన్ 1977 నుంచి నవంబర్ 2000 వరకు 23 సంవత్సరాల 137 రోజుల పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన హయాంలో అమలు చేసిన భూ సంస్కరణలు, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారు.అంతర్జాతీయంగా చూస్తే, సింగపూర్ తొలి ప్రధాని లీ క్వాన్ యూ 1959 నుంచి 1990 వరకు ఏకంగా 31 ఏళ్లు నిరంతరాయంగా అధికారంలో ఉన్నారు. ప్రజాస్వామ్య దేశాల్లో సుదీర్ఘ పాలనకు ఆయనను ఒక ఆధునిక కొలమానంగా పరిగణిస్తారు. ఆయన నాయకత్వంలో సింగపూర్ పేదరికం నుంచి ప్రపంచంలోని అత్యంత సంపన్న దేశాల్లో ఒకటిగా ఎదిగింది. కంబోడియాలో హున్ సేన్ 1985 నుంచి 2023 వరకు ప్రధానిగా పనిచేసి, ఆధునిక ప్రపంచంలో ఎక్కువ కాలం పనిచేసిన నేతల్లో ఒకరిగా నిలిచారు. మలేషియాలో మహతీర్ మొహమ్మద్ రెండు పర్యాయాల్లో కలిపి 24 ఏళ్లకు పైగా ప్రధానిగా పనిచేశారు.ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత పోటీతత్వ ప్రజాస్వామ్యంలో వరుస ఎన్నికల విజయాలతో ఈ 25 ఏళ్ల మైలురాయిని చేరుకోవడం మోదీ విషయంలో ఒక ప్రత్యేకతగా నిలుస్తోంది. "వికసిత భారత్" లక్ష్యంతో ఆయన ప్రస్థానం ఇంకా కొనసాగుతోంది. ప్రపంచవ్యాప్తంగా దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న అనేక మంది నేతలు వివాదాస్పద పాలకులుగా ముద్రపడగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికవుతూ మోదీ ఈ ఘనత సాధించడం గమనార్హం.

## తమిళనాడు సీఎం విజయ్‌ను కలిసిన టీడీపీ ఎంపీలు

**తమిళనాడు సీఎం విజయ్‌తో టీడీపీ ఎంపీల బృందం భేటీ**

**విజయవాడలో జరిగే 'విజయవాడ ఉత్సవ్'కు ప్రత్యేక ఆహ్వానం**

**సీఎం విజయ్ వినయం, ఆప్యాయత ఆకట్టుకున్నాయని ట్వీట్**

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను తెలుగుదేశం పార్టీ ఎంపీల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. విజయవాడలో నిర్వహించనున్న 'విజయవాడ ఉత్సవ్'కు ఆయనను ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించింది. ఈ విషయాన్ని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తన 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు.లావు శ్రీకృష్ణదేవరాయలు నేతృత్వంలోని ఈ బృందంలో ఎంపీలు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కేశినేని శివనాథ్, జి.ఎం.సి. హరీశ్ బాలయోగిలతో పాటు విజయవాడ ఉత్సవ్ కమిటీ ఛైర్మన్ కె. మురళి ఉన్నారు. ఈ భేటీ ఎంతో ఆత్మీయంగా, చిరస్మరణీయంగా జరిగిందని శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. సీఎం విజయ్ చూపిన వినయం, ఆప్యాయత, సౌజన్యం తమను ఎంతగానో




ఆకట్టుకున్నాయని ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. తెలుగు, తమిళ ప్రజల మధ్య సరిహద్దులకు అతీతమైన సాంస్కృతిక, కళా, సినీ, సంప్రదాయ బంధం ఉందని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. ఈ స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు 'విజయవాడ ఉత్సవ్' ఒక అద్భుతమైన వేదిక అని ఆయన వివరించారు. ఈ వేడుక కోసం విజయ్‌ను విజయవాడకు సాదరంగా ఆహ్వానిస్తున్నామని, ఆయన రాక కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రజల మద్దతు: భట్టి విక్రమార్క







**రూ.200 కోట్లతో ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్**

**పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**సూర్యాపేట, అక్టోబర్ 6 నేటి వెలుగు ప్రతినిధి :**



పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న తమ ప్రభుత్వానికి అండగా నిలిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో నిర్మిస్తున్న సమీకృత ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను రాష్ట్ర పౌరసరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అధిక నిధులు, వనరులతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆశించామని, అయితే గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని విమర్శించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పగించినప్పటికీ పేదలకు సన్నబియ్యం అందించలేకపోయిందన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం కోటి ఆరు లక్షలకు పైగా పేద ప్రజలకు సన్నబియ్యం అందిస్తోందని తెలిపారు. డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, పేద కుటుంబాలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమంలో భాగంగా మునగాల మండలంలో అత్యాధునిక సదుపాయాలతో వంటశాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం, విద్య, అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.చరిత్ర సృష్టించేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్: ఉత్తమ్‌మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తాము కూర్చున్న ప్రదేశంలో చరిత్ర సృష్టించేలా అత్యున్నత ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు.రూ. 200 కోట్ల భారీ వ్యయంతో ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆధునిక సదుపాయాలతో పాఠశాలను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ఉంటుందని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజల సహకారాన్ని మంత్రి గుర్తు చేసుకున్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ స్థానానికి హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి లక్షకు పైగా ఓట్ల మెజార్టీ అందించారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు పర్యాయాలు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలే తనకు దేవుళ్లని అన్నారు.రాష్ట్ర రాజకీయాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు విశిష్ట స్థానం ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్, తహశీల్దార్ స్రవంతి, హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో ఆహార భద్రత ప్రత్యేక తనిఖీలు






**అపరిశుభ్రత కారణంగా రెస్టారెంట్ సీజ్**

**పలు హోటళ్లు, రెస్టారెంట్లపై జరిమానాలు.. నమూనాల సేకరణ**

**తిరుమలగిరి, అక్టోబర్ 6 నేటి వెలుగు ప్రతినిధి:**

ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు కల్తీ ఆహారాన్ని అరికట్టేందుకు తిరుమలగిరిలో ఆహార పరిరక్షణ విభాగం ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించింది. "ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్" () మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ సహాయంతో పలు ఆహార విక్రయ కేంద్రాల్లో తనిఖీలు చేపట్టి అక్కడికక్కడే ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించారు.ఈ తనిఖీల్లో శ్రీ సోమేశ్వర ఫ్యామిలీ రెస్టారెంట్, చెర్రీ బార్ అండ్ రెస్టారెంట్ డాబా, సునీత రెస్టారెంట్ బార్, సురభి హోటల్ తదితర ఆహార వ్యాపార స్థావరాలను అధికారులు పరిశీలించారు.అపరిశుభ్రత పరిస్థితులు గుర్తించడంతో శ్రీ సోమేశ్వర ఫ్యామిలీ రెస్టారెంట్‌ను సీజ్ చేశారు. అలాగే చెర్రీ ఫ్యామిలీ రెస్టారెంట్‌పై రూ.10,000, సురభి హోటల్‌పై రూ.2,000, సునీత రెస్టారెంట్‌పై రూ.2,000 జరిమానా విధించారు. పలు ఆహార పదార్థాల నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించారు. మొబైల్ ల్యాబ్‌తో అక్కడికక్కడే పరీక్షలు డ్రైవ్‌లో భాగంగా ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ మొబైల్ ల్యాబ్‌ను వినియోగించి ఆహార పదార్థాలపై తక్షణ పరీక్షలు నిర్వహించారు. టీ పౌడర్‌కు ఫిల్టర్ పేపర్ స్పాట్ టెస్ట్, వంట నూనెకు టి పి సి మీటర్ టెస్ట్ నిర్వహించారు. కొన్ని నమూనాల్లో ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా లేని అంశాలు గుర్తించడంతో వాటిని అధికారులు స్వాధీనం చేసుకుని, వ్యాపారుల సమక్షంలో ధ్వంసం చేయించారు. సంబంధిత వ్యాపారులను విచారించగా అవగాహన లోపంతో కొన్ని పదార్థాలను వినియోగిస్తున్నట్లు గుర్తించి వారికి నోటీసులు జారీ చేశారు. కల్తీ, నాణ్యత లేని పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలను నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. నాణ్యత లేని, కల్తీ ఆహార పదార్థాలను దీర్ఘకాలంగా వినియోగించడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ప్రజలకు వివరించారు. జిల్లా ఆహార పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో



ఫుడ్ సేఫ్టీ సిబ్బందితో పాటు తిరుమలగిరి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఆహార వ్యాపారులు తప్పనిసరిగా ఆహార భద్రత నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు. అనుమానాస్పదమైన లేదా కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు కనిపిస్తే ప్రజలు సంబంధిత ఆహార పరిరక్షణ శాఖకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# కేసముద్రంలో ఘనంగా ఎమ్మెల్యే మురళీనాయక్ జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు సమ్మి గౌడ్**

**400 మందికి పైగా కాంగ్రెస్ శ్రేణుల హాజరు.. ఎమ్మెల్యేకు ఘనంగా శుభాకాంక్షలు**

**కేసముద్రం, అక్టోబర్ 06 (నేటి వెలుగు ప్రతినిధి):**

మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ జన్మదిన వేడుకలను కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ (సమ్మి గౌడ్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే మురళీనాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి, వారికి అండగా నిలుస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.సమ్మి గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మురళీనాయక్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం కోసం మరింత సేవ చేసే అవకాశం ఆయనకు కలగాలని కోరారు. ఎమ్మెల్యే గెలుపు కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉండాలని పేర్కొన్నారు.ఈ




కార్యక్రమం లో పీసీసీ సభ్యులు దస్రు నాయక్, టౌన్ పార్టీ అధ్యక్షులు రావుల మురళీ,అల్లం నాగేశ్వర్ రావు,అంబటి మహేందర్ రెడ్డి,వీరేష్ యాదవ్,ఆయూబ్ ఖాన్,బండారు వెంకన్న,కదిరే సురేందర్, బండారు దయాకర్,దామరకొండ ప్రవీణ్,బానోత్ వెంకన్న,బట్టు శ్రీనివాస్, భద్యనాయక్, ప్రభురాని, దనమ్మ,మహేందర్ గౌడ్,సర్పంచ్ లు బాలాజీ రెడ్డి, వీరాస్వామి, సూరయ్య,సంతోష్ నాయక్,సుమన్ నాయక్, శ్రీనివాస్ నాయక్, రామచంద్రు, నాయకులు సామల నర్సయ్య, పోలేపాక ఉప్పలయ్య,వోలం రాజు, చిదిరాల వసంత రావు, వోలం రాజు,రియాజ్ ఖాన్,మండలం లోని అన్ని గ్రామాల ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ల సేవలు అభినందనీయం

- **ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా "అంగన్ మిలన్" సేవా కార్యక్రమం**

**నల్గొండ అక్టోబర్ 6 నేటి వెలుగు ప్రతినిధి :**





ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న "అంగన్ మిలన్" సేవా కార్యక్రమంలో భాగంగా నల్గొండ పట్టణంలోని 2-టౌన్, 36వ వార్డు హనుమాన్ నగర్‌లోని అంగన్‌వాడీ, ప్రీ-ప్రైమరీ స్కూల్ అంగన్‌వాడీ టీచర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంగన్‌వాడీ టీచర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల విద్య, పోషణ, ఆరోగ్యం, సమగ్ర అభివృద్ధిలో అంగన్‌వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు. చిన్నారుల భవిష్యత్తు కోసం అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో 2-టౌన్ ప్రెసిడెంట్ మిరియాల వెంకటేశం, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పకీరు మోహన్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావిళ్ల కాశమ్మ, మహిళా మోర్చా టౌన్ ప్రెసిడెంట్ గోగులోతు తార, ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ మునగాల సుధారాణితో పాటు బద్రమ్మ, రమాదేవి, నాగేశ్వరి, నాగమణి, లక్ష్మీ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ రైతుల మండల అధ్యక్షుడిగా తక్కలపల్లి సత్యనారాయణరావు

**ఏకగ్రీవంగా ఎన్నిక.. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ**

**వర్ధన్నపేట, అక్టోబర్ 06 (నేటి వెలుగు ప్రతినిధి):**



వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ రైతు వేదికలో నిర్వహించిన ఆయిల్‌ఫామ్ రైతుల మండల కమిటీ ఏర్పాటు సమావేశంలో తక్కలపల్లి సత్యనారాయణరావు మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయిల్‌ఫామ్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు ఆయిల్‌ఫామ్ సాగులో పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, తెగుళ్ల నివారణ, మొక్కల సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతులతో సాగు చేస్తే మెరుగైన దిగుబడులు, ఆదాయం పొందవచ్చని సూచించారు.తక్కలపల్లి సత్యనారాయణరావు అధ్యక్షతన మండల కమిటీ రైతుల సమస్యలను గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ఆయిల్‌ఫామ్ సాగు అభివృద్ధికి కృషి చేయాలని రైతులు ఆకాంక్షించారు. నూతన కమిటీకి రైతులు అభినందనలు తెలిపారు. మండల కమిటీ గౌరవ అధ్యక్షుడిగా గుజ్జ గోపాల్‌రావు, ఉపాధ్యక్షులుగా జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, బోయిన్పల్లి దేవేందర్‌రావు, పెంచాల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా గుజ్జ రాజేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా పెండ్యాల బిక్షపతి, కోశాధికారిగా నాంపల్లి మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా బాషబోయిన రాజు, మునుకుంట్ల ఐలయ్య, ఎర్రం నాగరాజు, ఏలపాటి తిరుపతిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ నెల 8న గీసుకొండలో నిర్వహించనున్న జిల్లా స్థాయి ఆయిల్‌ఫామ్ రైతుల సభకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి కోరారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు, ఏఈఓలు, ఆయిల్‌ఫామ్ రైతులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ రైతుల మండల అధ్యక్షుడిగా తక్కలపల్లి సత్యనారాయణరావు

**ఏకగ్రీవంగా ఎన్నిక.. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ**

**వర్ధన్నపేట, అక్టోబర్ 06 ( నేటి వెలుగు ప్రతినిధి):**



వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ రైతు వేదికలో నిర్వహించిన ఆయిల్‌ఫామ్ రైతుల మండల కమిటీ ఏర్పాటు సమావేశంలో తక్కలపల్లి సత్యనారాయణరావు మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయిల్‌ఫామ్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు ఆయిల్‌ఫామ్ సాగులో పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, తెగుళ్ల నివారణ, మొక్కల సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతులతో సాగు చేస్తే మెరుగైన దిగుబడులు, ఆదాయం పొందవచ్చని సూచించారు.తక్కలపల్లి సత్యనారాయణరావు అధ్యక్షతన మండల కమిటీ రైతుల సమస్యలను గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ఆయిల్‌ఫామ్ సాగు అభివృద్ధికి కృషి చేయాలని రైతులు ఆకాంక్షించారు. నూతన కమిటీకి రైతులు అభినందనలు తెలిపారు.మండల కమిటీ గౌరవ అధ్యక్షుడిగా గుజ్జ గోపాల్‌రావు, ఉపాధ్యక్షులుగా జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, బోయిన్పల్లి దేవేందర్‌రావు, పెంచాల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా గుజ్జ రాజేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా పెండ్యాల బిక్షపతి, కోశాధికారిగా నాంపల్లి మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా బాషబోయిన రాజు, మునుకుంట్ల ఐలయ్య, ఎర్రం నాగరాజు, ఏలపాటి తిరుపతిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ నెల 8న గీసుకొండలో నిర్వహించనున్న జిల్లా స్థాయి ఆయిల్‌ఫామ్ రైతుల సభకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి కోరారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు, ఏఈఓలు, ఆయిల్‌ఫామ్ రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబులకు టీయూడబ్ల్యూజే ప్రతినిధుల వినతి**

**జర్నలిస్టుల ఇళ్ల సమస్యను పరిష్కరిస్తాం: మంత్రి పొంగులేటి**

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6 నేటి వెలుగు ప్రతినిధి:**



అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇళ్లు, ఇళ్ల స్థలాలను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులను కలిసి వినతిపత్రం అందజేశారు. కుత్బుల్లాపూర్‌లో గృహ సముదాయ భవనాల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబులను టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం కలిసి జర్నలిస్టుల ఇళ్ల సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లింది.ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ సమాజానికి నిరంతరం సేవలందిస్తున్నారని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించి, వారి సొంతింటి కలను నెరవేర్చాలని మంత్రులను కోరారు.వినతిపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తోందని తెలిపారు. జర్నలిస్టులకు తమ ప్రభుత్వ హయాంలో తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా, కార్యదర్శి మల్లేష్, శ్రీనివాస్, జనార్దన్‌రెడ్డితో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

నేటి వెలుగు
నేటి సమాజం... నేటి వెలుగు...
తెలుగు దినపత్రిక
పి. నవీన్ కుమార్ గౌడ్

# బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఆర్ఎస్ విస్తృత సమావేశం**

**చాడ కిషన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు రవీందర్‌రావు, రవిచంద్ర పిలుపు**

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 6 నేటి వెలుగు ప్రతినిధి :**




రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని పట్టభద్రులు అధిక మెజార్టీతో గెలిపించి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల ఎన్రోల్మెంట్‌లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన పట్టభద్రులతో నిర్వహించిన విస్తృత సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, వదిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి ఉందని వారు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ముఖ్యంగా నిరుద్యోగులకు 100 రోజుల్లో జాబ్ క్యాలెండర్, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయడంపై ప్రభుత్వాన్ని పట్టభద్రులు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ సమస్యలపై ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు ద్వారా తగిన సమాధానం చెప్పాలని నాయకులు కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి పీహెచ్‌సీని పరిశుభ్రంగా ఉంచాలి

**డెంగ్యూ నివారణకు ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలి**

**ఆశా కార్యకర్తలు ప్రజల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి: కలెక్టర్ బి.చంద్రశేఖర్**

**నల్గొండ, అక్టోబర్ 6 నేటి వెలుగు ప్రతినిధి:**



ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలోని పీహెచ్‌సీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా



ఓపీ వివరాలు, రోగుల రిజిస్ట్రేషన్, డెంగ్యూ, పాము కాటు కేసులు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, డ్రగ్స్ రిజిస్టర్ తదితరాలను పరిశీలించారు. ఆసుపత్రిలో ఎదురవుతున్న సమస్యలు, నమోదవుతున్న కేసుల వివరాలను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జలుబు, దగ్గు తదితర సీజనల్ వ్యాధులకు సంబంధించిన కేసులు ఎక్కువగా వస్తున్నాయని వైద్యాధికారి కలెక్టర్‌కు వివరించారు. డెంగ్యూ నివారణకు పారిశుధ్యంపై దృష్టిఆశా కార్యకర్తలతో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. ప్రతి ఆశా కార్యకర్త తన డైరీలో ప్రజల ఆరోగ్య సమస్యలు, గర్భిణులు, ఇతర ముఖ్యమైన వివరాలను నమోదు చేసుకోవాలని ఆదేశించారు. గర్భిణులను అవసరమైన సమయంలో ఏరియా ఆసుపత్రికి తరలించేలా ముందస్తుగా అవగాహన కల్పించాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి వ్యాప్తికి అవకాశం లేకుండా గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమల నివారణకు పారిశుధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుని ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారిని ఆదేశించారు. నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించాలిఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున నీటిని పొదుపుగా వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకు వినియోగించేలా ప్రజలను చైతన్యపరచాలని అన్నారు. అదేవిధంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై ప్రజలకు, అర్హులైన బాలికలకు అవగాహన కల్పించి వ్యాక్సిన్ వేయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పీహెచ్‌సీలోని అన్ని రిజిస్టర్లు, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు గుర్తిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమలత, ఇన్‌చార్జ్ ఎంపీడీవో జ్యోతి, హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జి. సుచరిత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్. ప్రవీణ్, సూపర్‌వైజర్ శాంతమ్మ, రికార్డ్ అసిస్టెంట్ బి. సోములు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు క్యాష్‌లెస్ EJHS హెల్త్ కార్డులు ఇవ్వాలి

**ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆరోగ్య సదుపాయాలు కల్పించాలి**

**ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు పంపిన జర్నలిస్టులు**

**చిట్యాల, అక్టోబర్ 6 నేటి వెలుగు ప్రతినిధి:**




ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా క్యాష్‌లెస్ ఈ జె హెచ్ ఎస్ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజే - హెచ్ -143) చిట్యాల మండల అధ్యక్షుడు రేగొండ వేణుమాధవ్ డిమాండ్ చేశారు. టియుడబ్ల్యూజే - హెచ్ 143 రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన పోస్టుకార్డు ఉద్యమంలో భాగంగా మంగళవారం చిట్యాలలో జర్నలిస్టులు పాల్గొన్నారు. జర్నలిస్టులకు క్యాష్‌లెస్ ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి పేరుతో పోస్టుకార్డులను రాసి పోస్టాఫీస్‌లోని పోస్ట్‌బాక్స్‌లో వేశారు. ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజా సమస్యలను తమ వార్తల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిత్యం ప్రజల కోసం వార్తలు అందిస్తున్న జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పత్రికల్లో ఉద్యోగుల మాదిరిగా నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో క్యాష్‌లెస్ ఈ జె హెచ్ ఎస్ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఇందుకు ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బుస్సా శ్రీనివాస్, కంభంపాటి సతీష్, కార్యదర్శి చిర్రబోయిన మల్లేష్, టి ఈ ఎం జే యు నియోజకవర్గ అధ్యక్షుడు కొల్లోజు శ్రీకాంత్, యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నోజు చంద్రశేఖర్, కోశాధికారి బోడిగె విజయ్‌కుమార్, కార్యదర్శి మూడ వెంకటాద్రితో పాటు జర్నలిస్టులు పాటి మోహన్‌రెడ్డి, జిట్ట నరేష్, అంతటి నాగరాజు, దేశబోయిన సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి






**లబ్ధిదారుల చేతికి తాళాలు అందిస్తాం**

**వేగంగా నిర్మించే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు**

**5,218 మంది అర్హుల నుంచి లక్కీ డ్రా.. 480 కుటుంబాలకు ఇళ్ల కేటాయింపు**

**హైదరాబాద్, అక్టోబర్ 6 నేటి వెలుగు ప్రతినిధి :**

హైదరాబాద్ క్యూర్ పరిధిలో తొలివిడత ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్‌ను ఏడాదిలోపు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి సహచర మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, పలువురు లబ్ధిదారులతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి కాంట్రాక్టర్లకు ఏడాది గడువు విధించామని తెలిపారు. నిర్ణీత గడువు కంటే ఒక నెల ముందుగా నిర్మాణం పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగానే పూర్తి చేస్తే రూ.90 లక్షలు ప్రోత్సాహక బహుమతి అందిస్తామని వెల్లడించారు. 5,218 మంది అర్హులు.. 480 కుటుంబాలకు ఇళ్లుముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు 23 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్‌ను నిరంతర ప్రక్రియగా నిర్మిస్తామని మంత్రి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇళ్ల కోసం 7,000 మందికి పైగా దరఖాస్తులు అందగా, పరిశీలన అనంతరం 5,218 మంది అర్హులుగా తేలారని చెప్పారు. అర్హులైన వారిలో లబ్ధిదారుల ఎంపికను బహిరంగ లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా నిర్వహించి 480 మంది లబ్ధిదారులను తుది జాబితాలో ఎంపిక చేసినట్లు వెల్లడించారు. మరో మూడు విడతల్లోనూ ఇళ్ల నిర్మాణంప్రస్తుతం కేటాయించిన ఇళ్లతో కార్యక్రమం ముగియదని, మరో మూడు విడతల్లోనూ ఇళ్ల నిర్మాణాన్ని చేపడతామని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం సుమారు 7.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, దీనితో పాటు నియోజకవర్గంలోని ఇతర ప్రభుత్వ, హౌసింగ్ శాఖ భూములను గుర్తించి పేదలకు ఇళ్లు నిర్మించే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ మేరకు హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులకు ఇప్పటికే సూచనలు చేసినట్లు వెల్లడించారు.



**నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని మంత్రి అన్నారు. లబ్ధిదారులు కూడా నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. "మీ కళ్ల ముందే మీ ఇల్లు నిర్మించబడాలి.. నాణ్యతతో కూడిన ఇంటిని సొంతం చేసుకున్నామనే తృప్తి, ఆనందం మీకు కలగాలి" అనేదే ఇందిరమ్మ ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. పేదల చిన్న చిన్న కోరికలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. పేదవాడి సొంతింటి కలను కేవలం హామీగా కాకుండా కార్యరూపంలోకి తీసుకువస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ కార్యదర్శి వి.పీ.గౌతమ్, కలెక్టర్ మనూ చౌదరి తదితరులు పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీకి అదనపు తరగతి గదులు





**అవసరమైన ప్రతిపాదనలు పంపండి.. అంచనాలు సిద్ధం చేయండి**

**కలెక్టర్ మను చౌదరి ఆదేశాలు**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 నేటి వెలుగు ప్రతినిధి :**

కుత్బుల్లాపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీని మంగళవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థుల సంఖ్య, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, సౌకర్యాలపై ప్రిన్సిపల్ నాగేంద్రను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం కళాశాలలో ఉదయం ఇంటర్మీడియట్ తరగతులు, మధ్యాహ్నం డిగ్రీ తరగతులు నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు సరిపడా వసతులు ఉన్నప్పటికీ అదనంగా ఏడు తరగతి గదులు అవసరమని ప్రిన్సిపల్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కళాశాల మొత్తం ఎంత విస్తీర్ణంలో ఉందని కలెక్టర్ ప్రశ్నించగా, సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో కళాశాల కొనసాగుతోందని ప్రిన్సిపల్ తెలిపారు. టాయిలెట్లు, ల్యాబ్‌లు తదితర సౌకర్యాలు సరిపడా ఉన్నాయని వివరించారు. అదనంగా అవసరమైన ఏడు తరగతి గదులను పై అంతస్తులో నిర్మించాలని ప్రిన్సిపల్ కోరారు. దీనిపై కలెక్టర్ మను చౌదరి సానుకూలంగా స్పందించారు. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను పంపించి కళాశాలలో అవసరాలను పరిశీలించి నిర్మాణ వ్యయ అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం ప్రతిపాదనలను తనకు పంపించాలని అధికారులను ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర, కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ భద్రతపై ప్రత్యేక దృష్టి

**ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదు**

**భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలి: కలెక్టర్ సి. నారాయణరెడ్డి**

**రంగారెడ్డి, అక్టోబర్ 6 నేటి వెలుగు ప్రతినిధి:**

ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాజేంద్రనగర్‌లోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు) గోడౌన్‌ను కలెక్టర్ సందర్శించి తనిఖీ చేశారు. సాధారణ పరిశీలనలో భాగంగా గోడౌన్‌లో భద్రపరిచిన ఎన్నికల సామగ్రి, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గోడౌన్‌కు ఏర్పాటు చేసిన సీల్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్లు (బియూ), కంట్రోల్ యూనిట్లు (సి యూ), వీవీప్యాట్ యంత్రాలతో పాటు ఇతర ఎన్నికల సామగ్రిని నిబంధనల ప్రకారం భద్రపరిచిన విధానాన్ని పరిశీలించారు. ఎన్నికల సామగ్రి నిల్వ,






నిర్వహణలో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీసీటీవీ నిఘా పకడ్బందీగా ఉండాలి అనంతరం ఈవీఎం గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, ఇతర భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. గోడౌన్ పరిసరాల్లో భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. సీసీటీవీ నిఘా, పోలీసు బందోబస్తు తదితర భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎంల భద్రత, సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్, తహసీల్దార్, వేర్‌హౌస్ ఇన్‌చార్జి రాములు, ఎన్నికల విభాగం అధికారులు రవీంద్ర గుప్తా, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Edited, Published and owned by **PAMANAGUDNDLA NAVEEN KUMAR,** Printed at **SRI printers** at H.No. 1-47/1, Ganesh Nagar, Dandampelly, Nalgonda , Telangana State : Editor, **PAMANAGUDNDLA NAVEEN KUMAR** : **RNI No. TELTEL 2023/88559**, Cell : **9553276552,**